# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## కామారెడ్డి

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023

KAMAREDDY

పేజీలు : 12
PAGES


# గోదావరి నీళ్లతో మీ కాళ్లు కడుగుతాం

### కామారెడ్డి ప్రజలకు మంత్రి కేటీఆర్ హామీ



**సావునోట్లో తల పెట్టి** తెలంగాణను తెచ్చిన వ్యక్తి కేసీఆర్.. రాష్ట్రాన్ని దేశంలో నంబర్‌వన్‌గా నిలబెట్టిన వ్యక్తి కేసీఆర్. అలాంటి నాయకుడు ఇయాళ కామారెడ్డికి వచ్చి పోటీ చేస్తున్నడంటే ఈ ప్రాంత ప్రజల దశ మారినట్లేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్‌ను ఆశీర్వదించండి. ఏడాదిలోపే గోదావరి నీళ్లు తెచ్చి కామారెడ్డి నియోజకవర్గ ప్రజల కాళ్లు కడుగుతామని హామీ ఇచ్చారు. భిక్కనూర్‌లో శనివారం నిర్వహించిన రోడ్‌షోకు అశేషంగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీల చిల్లర మాటలు నమ్మొద్దని కోరారు. మీరు బాగుపడే ఆలోచన తప్పా కేసీఆర్‌కు వేరే ఆలోచన ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణ ఆడబిడ్డలను కేసీఆర్ కడుపులో పెట్టుకుని చూసుకుంటుండు. బీడీ కార్మికులకు కాంగ్రెస్ వాడు పింఛన్లు ఇచ్చాడా? ఒంటరి మహిళలకు గతంలో పింఛన్లు ఉండేనా? అని ప్రశ్నించారు. గల్ఫ్‌లో ఉంటున్న వారిని ప్రత్యేక ప్యాకేజీతో ఆదుకుంటామని చెప్పారు. కామారెడ్డిలో రేవంత్‌కు దక్కేది మూడో స్థానమేనన్నారు.

– నిజామాబాద్, నవంబర్ 25
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/భిక్కనూర్


-లోపలి పేజీల్లో..




‘కామారెడ్డికి కేసీఆర్ వస్తున్నారంటే కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు వచ్చినట్లు. మొన్నీ మధ్యే కాంగ్రెసోడు భూములు గుంజుకునేందుకు కేసీఆర్ వస్తున్నడు అంటూ అసత్య ప్రచారం చేసిండు. ఏదేదో మాట్లాడి పుకార్లు రేపుతుండ్రు. 70 ఏండ్ల వయస్సులో కామారెడ్డిలో పేద రైతు భూమి గుంజుకునే ఆలోచన కేసీఆర్‌కు ఎందుకుంటది? ఆయన ఆలోచనంతా ప్రజలకు మంచి చేయాలనే ఆరాటం తప్ప ఇంకోటి కాదు. ఎకరం కాదు. గుంట కాదు. గజం కాదు. ఇంచు భూమి కూడా ఎవ్వరిదీ పోదు. కేసీఆర్ రాకతో ఇక్కడి ప్రజలకు ఉల్టా లాభమే జరుగుతుంది. కామారెడ్డి దేశంలోనే నంబర్‌వన్ నియోజకవర్గంగా ఎదుగుతుంది’

-రోడ్‌షోలో మంత్రి కేటీఆర్

- ఏడాదిలోపే గోదావరి జలాలు తీసుకొస్తాం
- గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీ
- కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మొద్దు
- కామారెడ్డిలో ఎవ్వరిది ఈంచు భూమి పోదు
- కేసీఆర్ వస్తే ఉల్టా ఇక్కడి ప్రజలకే లాభం
- బీజేపోడు నాన్‌లోకల్.. ఎల్లారెడ్డి నుంచి వచ్చి పోటీ చేస్తుండు
- రేవంత్‌రెడ్డికి దక్కేది మూడో స్థానమే
- భిక్కనూర్ రోడ్‌షోలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




# నమ్మి చేతిస్తే.. నట్టేటా ముంచుతారు

- కాంగ్రెస్ పార్టీపై రైతుల ధ్వజం
- మూడు గంటల కరెంట్ సరిపోతుందట
- 24 గంటలు వృథా అంటున్న హస్తం నేతలు
- ధరణి ఎత్తేస్తామని కాంగ్రెస్ ప్రగల్భాలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు
- కేసీఆర్ వెంటే నడుస్తామంటున్న కర్షకులు


-లోపలి పేజీల్లో..



